# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

గురువారం 26 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 26, 2023 | KAMAREDDY | పేజీలు : 12 PAGES


**పేద కుటుంబాలకు** పెద్దకొడుకుగా సీఎం కేసీఆర్ కొండంత 'ఆసరా'గా నిలిచారు. ప్రతి నెలా ఠంచన్‌గా పింఛన్లు ఇస్తున్న ముఖ్యమంత్రి.. లబ్ధిదారులకు మరో హామీ ఇచ్చారు. మూడోసారి అధికారంలోకి రాగానే రూ.3 వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించారు. సామాజిక బాధ్యతగా బీఆర్ఎస్ సర్కారు తొలిసారి అధికారంలోకి రాగానే పింఛన్లను రెట్టింపు చేసింది. ఐదేండ్లలో ఏకంగా ఐదింతలు పెంచింది. కాంగ్రెస్ పాలనలో రూ.200 ఉన్న పింఛన్‌ను వెయ్యి చేసి అభాగ్యులకు అండగా నిలిచింది. ఆ తర్వాత రెండోసారి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్.. ఎన్నికల వేళ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఎవరూ అడగకుండానే పింఛన్ మొత్తాన్ని రూ.2 వేలకు పెంచారు. ఇక, మూడోసారి అధికారం చేపట్టగానే రూ.3వేలు చేస్తామని, దశల వారీగా పెంచుతూ రూ.5 వేలు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ తాజా మ్యానిఫెస్టోలో చేర్చిన ఈ అంశం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. పెద్ద కొడుకు లెక్క ఆదుకుంటున్న కేసీఆర్‌పై ప్రశంసల జల్లు కురుస్తున్నది.

మధ్య పేజీల్లో

– కమ్మర్‌పల్లి, అక్టోబర్ 25



**నిజామాబాద్ జిల్లాలో సామాజిక పింఛన్లు**

నెలనెలా వెచ్చిస్తున్న మొత్తం **52.70 కోట్లు**

లబ్ధిదారుల సంఖ్య **2,51,910**

**కామారెడ్డి జిల్లాలో సామాజిక పింఛన్లు**

నెలనెలా వెచ్చిస్తున్న మొత్తం **32.84 కోట్లు**

లబ్ధిదారుల సంఖ్య **1,53,879**

# మరింత ఆసరా..

## పదేండ్లలో పదింతలు పెరిగిన పింఛన్లు





- రూ.200 నుంచి రూ.2 వేలు చేసిన కేసీఆర్
- మళ్లీ అధికారంలోకి రాగానే రూ.3వేలకు పెంపు
- మ్యానిఫెస్టోలో బీఆర్ఎస్ ప్రకటన
- దశల వారీగా పెంచుతూ రూ.5 వేలు చేస్తామని హామీ
- ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

# బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు షాక్
- రెండు పార్టీలను వీడిన వేలాది మంది కార్యకర్తలు
- గులాబీ కండువాలు కప్పుకున్న కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు
- ప్రభుత్వ విప్ గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో 600 మంది చేరిక
- ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, గణేశ్‌గుప్తా, జాజాల, షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వందలాది మంది

**కాంగ్రెస్, బీజేపీ** పార్టీలకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. 'కారు' జోరుతో ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయి. ఆయా పార్టీల శ్రేణులు గులాబీ గూటికి చేరుతున్నాయి. తాజాగా కామారెడ్డిలో 600 మందికి పైగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, జాజాల సురేందర్, బిగాల గణేశ్ గుప్తా , హన్మంత్ షిండే సమక్షంలో ఇతర పార్టీల కార్యకర్తలు గులాబీ కండువాలు కప్పుకున్నారు. మరోవైపు, బీఆర్ఎస్‌కు మద్దతుగా ఊరూరా తీర్మానాలు వెల్లువెత్తుతున్నాయి.

-వివరాలు 8 లో..

- స్పీకర్‌కు బైరాపూర్ గ్రామానికి చెందిన 315 కుటుంబాల మద్దతు
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని తీర్మానం
- స్పీకర్‌కు తీర్మాన ప్రతుల అందజేత

8

# ఊరంతా పోచారం వెంటే..



సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డికి తీర్మాన ప్రతులు అందిస్తున్న గ్రామస్తులు

## కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షం

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

వివరాలు 8 లో...